**క్రైం కథ**

# రట్టయిన గుట్టు

## యర్నాగుల సుధాకర్‌రావు

"దయ్యం ఉందా? ఉంటే నువ్వన్నట్లు మన మేమి చేయగలం! ఎక్కడా ఏ చట్టంలో కూడా దయ్యాల కోసం వేరేగా రాయనులేదు. నమ్మ లేని నిజమే దయ్యం అనేది. సరే, దయ్యాల పీడి తులను నా ముందు పెట్టు. మాట్లాడుతాను.'' ఆసక్తిగా ఆదేశించాడు. క్షణాల్లో ఒక కుటుంబాన్ని నిలిపాడా ఎస్ఐ.

బాధితులు ముఖాలు మాడ్చుకుని పీక్కు పోయి ఉన్నారు. "సార్ మా ఇంట్లో దయ్యం తిష్టవేసింది. అది రోజు వచ్చి నానాయాతనలకు గురిచేస్తోంది. ఇప్పటికి నా భార్యను, ఒక పని వాడిని చంపేసింది. ఇలా మమ్మల్ని చంపిపారే సింది. మీరే ఏదో ఒకటి చేసి రక్షించాలి.'' అని ఒక వృద్ధుడు కోరాడు.

"దయ్యాలను చట్టం నమ్మదు. పోలీసులు నీకు ఏమీ చేయలేరు. నీ ఫిర్యాదు కూడా బుట్ట దాఖలు చేయాల్సిందే. నాకు దయ్యాలపై నమ్మకం ఉంది. కానీ నేను నీకు మాటసాయం ఒకటి చేయగలను. గ్రామాల్లో ఈ దయ్యాలను, చీడపీడలను వదిలించే భూతవైద్యున్ని చూసుకో! ఈ విషయంలో ఇక్కడికి మరి రావద్దు. ఇలాంటి ఫిర్యాదులు తీసుకోలేం.'' చెప్పిపొమ్మన్నాడు.

నిరాశగా వెళ్లిపోయారు. ఎస్ఐ జయపాల్ వైపు కోపంగా చూస్తూ "నువ్వు ఇటీవల మిస్సింగ్ కేసులు గాలికి వదిలేసి ఇలా పనికిమా లిన దయ్యాల కేసులు పట్టుకుని నా ముందు పెట్టి ఏదో పబ్బం గడుపుకుంటున్నావు. ఈ మధ్య ఇద్దరమ్మాయిలు తప్పిపోయారని మూడు వారాలుగా మన ఠాణాలో ఫిర్యాదులు అందాయి. నువ్వు ఇంత వరకు ఏమి చేస్తావు?''


> "పత్రికలలో ఆ కుటుంబం గురించి నమ్మలేని కథనాలు వెలువ డ్డాయి సార్! ఆ ఇంట్లో దయ్యం చాలా కాలంగా ఉంటుందట. అది ఈ మధ్య పేట్రేగిపోతోంది. పాపం ఆ కుటుంబంలో లేనిపోని అనారోగ్యాలతో ఉన్నారంట, ఒకరిద్దరు చచ్చారంట. ఎంత ఇబ్బందిగా ఉందో ఆ ఫ్యామిలీ. నిన్ననే మనకు ఒక ఫిర్యాదు ఇచ్చారు. నమ్మలేని దయ్యాన్ని ఏమి చేయగలం?'' ఎస్ఐ పై అధికారితో చెప్పాడు.

నిలదీసినట్లు అడిగాడు.

"సార్ ప్రవల్లిక(28)కి ఒక బాయ్‌ఫ్రెండు న్నాడు. అతడు ఉద్యోగరీత్యా బెంగుళూర్‌లో ఉన్నాడు. అక్కడికి వెళ్లి ఉంటుందని వాకబు చేసాం. వాడు ఎక్కడికి పోకుండా ఆఫీసులోనే ఉంటూ కంప్యూటర్సు పనిలో ఉన్నాడని చెప్పారు. వాడి వద్దనే ఆమె ఉంది అని నమ్మే ఆధారం ఒకటుంది. ప్రేమించిన వాడు ప్రవల్లిక కన్పించలేదు అని చెబితే ఏ మాత్రం కంగారుగా లేడు. పైగా 'ఎక్కడికి పోతుంది' అని తాపీగా బదులిచ్చాడు. వాడిలో ప్రేమికపట్ల ఆత్రం లేదు. అంటే ఖచ్చితంగా అక్కడే ఉంది. పిల్లదాని కుటుంబానికి చెప్పి పంపాను వారు వచ్చాక తెలుస్తుంది. ఇక రెండో అమ్మాయి సునందిని (16) చిన్న పిల్ల. ఇంట్లో సవతి తల్లి పెట్టే హింసలకు తాళలేక పారిపోయింది. దాని గురించి మన కానిస్టేబుల్స్ ఇద్దరు వెతుకుతు న్నారు.''

విన్నాక, పై అధికారి అసహనంగా చూసాడు. "నువ్వు చెప్పింది ఏదీ సబబుగా లేదు. ఆ మిస్సింగుల వెనుక ఏదో నేరం దాగి ఉందనిపి స్తోంది. సరే, నువ్వు ఒక్కడివే కాదు. మరో ఇద్దరు ఎస్ఐలను తోడు ఇస్తాను. వారితో నువ్వు దర్యాప్తు చేయాలి. ఫిర్యాదులను బాగా స్టడీ చేయాలి.''

జయపాల్ అధికారి ఠాణాలోంచి వెళ్లిపో యిన వెంటనే తలవిదిలించి లేచాడు. పెట్రో లింగ్ వ్యాన్ ఎక్కి బయల్దేరాడు. నేరుగా ప్రవల్లిక ఇంటికి వెళ్లాడు. అక్కడ ఆమె గురించి ఆ కుటుంబం కన్నీరుమున్నీరు అయి ఉన్నారు. ఆమె బెంగుళూరులో ఉంటోంది అనుకుని వెళ్లాం తీరా అక్కడికి చేరలేదని దాని ఫ్రెండు




చెప్పాడు. వాడు కూడా తలబాదుకుని ఏడ్చాడు. అప్పుడప్పుడు ప్రేమకోసం ఆమె ఏదో ఒకటి చేసుకుంటాను అంటుంది. అదంతా సరదాగా అంటుంది అనుకున్నాను. అని చెప్పి మా వెనుకనే వచ్చాడు'' అని ఏడుస్తూ చెప్పారు.

ఎస్ఐ అయోమయంగా చూసాడు. అక్కడే ఉన్న బాయ్‌ఫ్రెండును ప్రశ్నించాడు. అతడు బాగా పీక్కుపోయాడు. ''ఆమె లేకుంటే నేను ఛస్తాను అని తేల్చిచెప్పాడు. ఆ మాటలకు ప్రవల్లిక తల్లిదండ్రులు ''చాలా తప్పుచేసాం. మేమే అనవసరంగా అడ్డంకులు పెట్టాం. లేకుంటే అది ఇలా చెప్పాపెట్టకుండా వెళ్లిపోయేది కాదు.'' అని తలలు బాదుకున్నారు.

జయపాల్ కేసు సీరియస్ మూడ్‌లోకి వెళ్లిపోయిందని ఇట్టే తెలుసుకున్నాడు. వెంటనే అక్కడ చుట్టుపక్కల వారి నుంచి చాలా విషయాలు ఆరాతీసాడు. అలా ఆ రోజంతా చాలా మందిని ప్రశ్నించాడు. ఇంతలోనే మరో ఇద్దరు ఎస్ఐలు వచ్చి చేరారు. అంతా కలిసి పీకలలోతు పరిశోధనకు దిగారు.

ఆ రాత్రి వరకు తిరిగారు. పరిశోధన ఎక్కడి గొంగళి అక్కడే ఉంది. పై అధికారికి ఎవరో ఆకాశ రామన్న ఫోన్‌లో చెప్పాడట. ప్రవల్లికను కిడ్నాప్ చేయడం, తాను చూసానని కానీ, నేను ఫలానా వ్యక్తి అని చెప్పలేను. నాకతను తెలియదు. వారం క్రితం ఆమె రైలు దిగివస్తుంటే కారులో ఒకడు ఆమెను ఎత్తుకుపోయాడు. నేను గాబరాలో ఆ కారు నెంబరు చూడలేదు. ఆమె ప్రవల్లిక అని నాకు తెలుసు. ఎత్తుకెళ్లిన వాడు బట్టతలతో ఉంటాడు.'' అని చెప్పి ఫోన్ పెట్టేశాడు. పోలీసుల్లో కదలిక ప్రారంభం అయ్యింది. ఫోన్ చేసి చెప్పిన అజ్ఞాత వ్యక్తి పబ్లిక్ ఫోన్ నుంచి చేసాడు. కనుక అటువైపు నుంచి ఆరా తీయడం దండగ అని మిగిలిన అన్ని కోణాల్లోంచి దర్యాప్తు వేగవంతం చేసారు.

జయపాల్ ఆ రాత్రి పెట్రోలింగ్ వ్యాన్‌లో తిరిగాడు. అర్ధరాత్రి ఒక వ్యాన్ కనిపించింది. దాన్నిచూడగానే అనుమానాస్పదంగా ఉందనిపించి ఆపాడు. లోపల పెద్దబొట్లు పెట్టుకుని నల్లని బట్టతల వ్యక్తి కూర్చున్నాడు. అతడి పక్కనే ఉదయం వచ్చిన దయ్యం బాధిత కుటుంబం ఉంది. ఎక్కడికి వెళుతున్నారు? ఇతనెవరు? ఆ అమ్మాయి తలవాల్చేసి ఉంటే మూలపడుకోబెట్టారు. ఆమె బతికే ఉందా?'' వరుసగా ప్రశ్నలు కురిపించాడు. వారు భయంగానే చూసారు.

''అయ్యా మీ పెద్ద ఆఫీసర్ చెప్పినట్లు మాకు దయ్యాల బాధ పోవాలని ఈ భూత వైద్యుణ్ణి తీసుకుని వచ్చాం. ఈతడు మా ఇంట్లో తిష్టవేసిన దయ్యాన్ని వదిలించేందుకు చేయాల్సిన క్షుద్రపూజలు చేసాడు. పాడుపడిన గుడికి వెడుతున్నాం. ఈ అమ్మాయి కొద్ది మత్తులో ఉంది. కావాలంటే మీరూ రండి. అక్కడ పూజలు చేసుకుని వచ్చేస్తే సరిపోతుంది.'' అని చెప్పాడు వారిలో పెద్దాయన. మిగిలిన వారు వంత పాడారు.

జయపాల్ సరేనని ఒప్పుకుని వారితో బయల్దేరాడు. వ్యాన్‌లోని వారు చాలా అనుమానాస్పదంగా ఉన్నారు. దయ్యం పెళ్లి అంటున్నారు. ఇందులో ఎంత వరకు నిజం ఉంది. దయ్యం అనేది ఉందా? లేదా? చూస్తే పోలా అనుకుని అనుసరించాడు. అంతా కలిసి ఊరి చివర పాడుపడిన కాళీమాత ఆలయం వెనుక భాగంలోకి చేరారు. అక్కడ దివిటీలు వెలిగించి క్షుద్రపూజకు క్షణాల్లో రంగం సిద్ధం చేసాడు

భూతవైద్యుడు. వాటిని పరిశీలిస్తూ పోలీసులు గుడ్లప్పగించి చూడసాగారు. సరిగ్గా అప్పుడే పై అధికారి సెల్‌లో తగిలాడు.

''సార్ ఉదయం మన వద్దకు వచ్చి దయ్యాల గురించి ఫిర్యాదు చేసిన వారు అనుమానం కలిగేలా ఊరవతల క్షుద్రపూజలు చేస్తున్నారు. వారిని ఫాలో అయ్యాను సార్. వారు గడ్డితో నల్లని కుండతో కలిపి దయ్యం బొమ్మ చేసి ఒక అమ్మాయిని కిరాయికి తెచ్చి పెళ్లి కూతురులా చేసి పెళ్లిచేసారు. ఆ గడ్డి దయ్యపు బొమ్మను పూజలు చేసి ఊరవతల పాతేస్తారట. ఆ పనిలో ఉన్నారు సార్. చాలా ఆసక్తిగా ఉంది.'' చెప్పాడు జయపాల్.

''నీకు బుద్ధి ఉందా కొంపలు మునిగిపోయేలా ఆ ప్రవల్లిక కేసు మన పీకకు చుట్టుకుంది. దాని దగ్గర బంధువు జడ్జిగా అక్కడెక్కడో ఉన్నాడంట. అతడు కూడా ఇప్పుడే లైన్లోకి వచ్చి కేసు దర్యాప్తు వేగవంతం చేసి ఏ విషయం తేల్చమంటున్నాడు. నువ్వు కేసు వదిలి దయ్యాల పెళ్లికి అక్షింతలు వేయడానికి వెళ్తున్నావంటే ఏమనుకోవాలి? నువ్వేం చేస్తావో తెలియదు రేపటిలోగా ప్రవల్లిక నా ముందుండాలి.'' చెప్పి ఫోన్ పెట్టేసాడు.

జయపాల్ సెల్ ఆపేసి మానసికంగా చాలా చికాకుపడ్డాడు. అంతలోనే దయ్యపు బొమ్మను పాతేయడానికి రంగం సిద్ధం అయ్యింది. ఇటీవల ఎండల వలన గునపం దెబ్బలకు మట్టి పెద్దగా రావడం లేదు. దివిటీ వెలుగులో చూసారు. ఒక చోట తవ్వడానికి వీలుగా ఉంది. వెంటనే అక్కడ తవ్వసాగారు. అప్పటికే అక్కడికి నాలుగైదు ఊరకుక్కలు చేరాయి. అవి నేలను వాసన చూస్తూ అక్కడే ఉన్నాయి. జయపాల్ వెళ్లిపోదామని వ్యాన్ ఎక్కాడు. అతనితోపాటు మిగిలిన సిబ్బంది కూడా ఎక్కారు. వ్యాన్ కదులుతుండగా దయ్యం బాధితుల్లో ముసలాడు వచ్చి ''మీ పెద్దాఫీసరును రేపు కలుసుకుంటాను. ఆయన చెప్పినందునే నేను ఇలా క్షుద్రపూజలు చేసి దయ్యం పీడ వదిలించుకున్నాను. పదివేలు పోతే పోయింది. కిరాయికి ఒక మ్మాయిని తెచ్చి దయ్యంకు పెండ్లి చేసాను. అన్నట్లు కిరాయికి వచ్చే అమ్మాయి ఎవరో కాదు. భూతవైద్యుని బంధువే. ఆ తరువాత ఆ దయ్యపు బొమ్మను పాతేస్తే ఇక దాని పీడ మాకుండదు.'' అని ఆనందంగా చెప్పి చేతులు జోడించాడు.

జయపాల్ తలపంకించి ''దయ్యాలున్నాయా? నాకు ఇప్పటికీ నమ్మకంగా లేదు.'' అని అదోలా నవ్వాడు. ఊహించని విధంగా అక్కడ ఉన్నవారి ముక్కుపుటలు అదిరేలా ఒక్కసారి వాసన వచ్చింది. అంతే అంతా అదోలా నలువైపులా చూసారు. గొయ్యి తవ్వుతున్నవారు కెవ్వుమన్నారు. గొయ్యిమీద దివిటీ మట్టిలో గుచ్చి ఉన్నందున గొయ్యిలో ఏమున్నదో స్పష్టంగా కన్పించింది. అందుకే వారు అరిచారు. పోలీసులు అటుగా పరిగెత్తారు. ఊరకుక్కలు గోతిలోకి అరుస్తూ గుచ్చిగుచ్చి చూస్తున్నాయి. పోలీసులు మరింత తవ్వించారు. అదో ఆడశవం. కత్తిపోట్లున్నాయి. మారణాయుధం కూడా పక్కనే పడి ఉంది. జయపాల్ వెంటనే సెల్‌లో పై అధికారికి చెప్పాడు. క్షణాల్లో అక్కడ మరింతమంది చేరారు.

ఆ శవం ప్రవల్లికదేనని ఆమె తల్లిదండ్రులు చూసి చెప్పారు. శవం పక్క దొరికిన కత్తి మీద వేలిముద్రలు, ల్యాబ్‌కు పంపించబడ్డాయి. పోలీసులు వలలు విసిరారు. వారం క్రితం ఆ ప్రాంతంలో అర్ధరాత్రి వచ్చిన కారు వివరాలు ఆ సమీప పెట్రోల్ బంకులో బోయ్ ద్వారా పోలీసులు తెలుసుకున్నారు. వెంటనే ఆ బోయ్‌ను తీసుకుని అదే పట్టణంలో ఉన్న ఆ కారు ఓనర్‌ని కలుసుకున్నారు. బోయ్‌ను చూడగానే గతుక్కుమన్నాడు బట్టతల వ్యక్తి. ఆ ఇంట్లో బందీగా ఉంది మరో అమ్మాయి సునందినిని పోలీసులు విడిపించారు. బట్టతల వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. ప్రవల్లికను హత్య చేయడం చూసినందున సునందిని షాక్‌లోకి వెళ్లిపోయింది. ఇంతకీ ఎవరీ బట్టతల వ్యక్తి. ప్రవల్లికకు అతనికి ఏమిటి సంబంధం అంటే ఇద్దరూ ట్రెయిన్‌లో కలుసుకున్నారు. తనకంటే చాలా పెద్దవాడని ఆమె సరదాగా మాట్లాడింది. ట్రయిన్ దిగగానే అతడు తన కారులో ఆమె ఇంటివద్ద దించుతాను అని చెప్పి తీసుకుని వెళ్లి ఆమె తన ఇంటికి తీసుకునిపోయి నానా విధాలుగా హింసించి ఆమె లొంగనందున చంపేసాడు. అప్పటికే మరో అమ్మాయిని బందీగా ఉంచాడు. అతడు నేరగాడు. అమ్మాయిల పిచ్చికి తోడు హింసించే మనస్తత్వం గల వ్యక్తి. లోగడ జైలు జీవితం గడిపాడు. తాను చేసిన నేరం ఒప్పుకున్నాడు. అతడికి సైకో లక్షణాలున్నందున అతడు ఏ నేరంలో అయినా పూర్తిగా దిగిపోతాడు. అందుకే హత్య చేసే స్థాయికి చేరుకుంటాడు. కేవలం ట్రయిన్‌లో ప్రయాణిస్తూ పుస్తకం అడిగినందుకు ఆమెతో ఎక్కువగా మాట్లాడి ఆమెపై పిచ్చి కోరికలు పెంచేసుకుని ట్రయిన్ దిగేలోగా ఆమె లేనిదే బ్రతకలేని స్థాయికి వెళ్లిపోయాడు. అందుకే ఆమె కాదంటే చంపేసాడు. ఊరి దూరంగా ఒక అర్ధరాత్రి పాతిపెట్టేసాడు.

★



## కాలక్షేపం

సంచలనాలకు కేంద్ర బిందువుగా మారిన సెక్సీ భామ ఊర్మిళ ఈమధ్య అంతగా మీడియాలో కన్పించడం లేదు. బాలీవుడ్ సినిమాల సంగతి ఎలా ఉన్నా ఈ భామ ఇప్పుడు పార్టీల్లో బాగా కన్పిస్తోంది. క్రికెట్ బ్యాట్ పట్టుకుని సిక్సులు కొట్టడానికి రెడీ అయింది. మంచి ఊపుతో బ్యాట్ పట్టుకుని ఆమెకి బౌలింగ్ చేయడానికి ఎంతోమంది ముందుకి వచ్చారట. సినిమాలు లేనప్పుడు ఇలాంటి కాలక్షేపం తారలకు కొత్త ఉత్సాహాన్ని ఇస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు.